**మహారాష్ట్ర శైక్షణిక్ పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్, మహారాష్ట్ర, పుణె**

**నిపుణ్ భారత్ అధ్యయన అభ్యాస సర్వేక్షణ**

**విషయం : ప్రథమ భాష (తెలుగు) – తరగతి : రెండవది**

**అధ్యయన ఫలితం నం. 1 :** తెలిసిన పాటలు, కవితలు, వాటిలో యమకం ప్రాస కలిసే పదాలు గుర్తిస్తారు. సొంత పదాలను తయారు చేస్తారు.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు కవితను/పాటను లయబద్ధంగా పాడి విద్యార్థులకు వినిపించాలి.
- కవితను/పాటను పాడుటకు ముందు దానిపై ఆధారపడిన ప్రశ్నలు విచారించబడుతాయని విద్యార్థులకు సూచన లివ్వవలెను.
- ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా కవితను/పాటను పాడి వినిపించండి. ఆ తర్వాత ఆ కవితపై/పాటపై ఆధారపడి ఇచ్చిన ప్రశ్నలను విచారించండి.
- ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి విద్యార్థికి 10 సెకనుల సమయం ఇవ్వండి. ఒకవేళ ఎవరేని విద్యార్థి జవాబును 10 సెకనులలో ఇవ్వలేకపోతే అతనిని తదుపరి ప్రశ్నను విచారించవలెను.

**పఠన పరిచ్ఛేదం :**

అత్తమామా వచ్చారు, అరటి పళ్ళు తెచ్చారు
పసుపు పచ్చ అరటి పళ్ళు, ఆబగ చూసెను అందరి కళ్ళు
గబగబ తిందామన్నారు, అత్తమామా వద్దన్నారు.

| ప్రశ్నలు | జవాబు |
|---|---|
| 1) అత్తమామా ఏమి తెచ్చారు? | అరటి పళ్ళు |
| 2) అరటి పళ్ళు ఏరంగులో ఉన్నాయి? | పసుపు |
| 3) క్రింది జతపదాలలో ఏ జత చివర ధ్వని లేక అక్షరం ఒకే తీరుగ ఉందో చెప్పుము. (అత్త–మామా, పళ్ళు–కళ్ళు, ఆబగ–గబగబ, అరటి–అందరి | పళ్ళు–కళ్ళు |
| 4) ఉదా– కళ్ళు–పళ్లు అలాగే వచ్చారు. | తెచ్చారు. |
| 5) చివరి అక్షరం ఒకేల వచ్చేటువంటి జతపదాలు చెప్పుము. ఉదా– పాట–ఆట, అలాగే వల – | నెల/కల |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| కవిత విన్నతర్వాత 4–5 ప్రశ్నలకు సరియైన జవాబులు చెప్పును. | 3 |
| కవిత విన్నతర్వాత 2–3 ప్రశ్నలకు సరియైన జవాబులు చెప్పును. | 2 |
| కవిత విన్నతర్వాత కేవలం ఒకే ప్రశ్నకు సరియైన జవాబు చెప్పును. | 1 |
| కవిత విన్నతర్వాత ఏ ఒక్క ప్రశ్నలకు సరియైన జవాబు చెప్పలేక పోయెను. | 0 |

**అధ్యయన ఫలితం నం. 2 :** కథ, కవిత చదువునపుడు అక్షర చిహ్నాలను, వాటి ధ్వనులను తెలుసుకొని, రాయునపుడు వాటిని ఉపయోగించును.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ప్రతి పదాన్ని రెండుసార్లు శ్రద్ధగా/జాగ్రత్తగా ఉచ్చరించండి.
- ఒక వేళ విద్యార్థులు 10 సెకనుల కంటే ఎక్కువ సమయం ఆ పదం వద్దనే ఆగితే లేదా జవాబు చెప్పలేకపోతే తదుపరి ప్రశ్నను అడగండి.

**ఇపుడు నేను మీకు కొన్ని పదాలు చెబుతాను మీరు నాకు అందులోని మొదటి అక్షరం/ధ్వనిని చెప్పాలి.**

| క్ర.సం. | పదం | మొదటి అక్షరం/ధ్వని |
|---|---|---|
| 1) | మానవ | మ / మా |
| 2) | చపాతి | చ / ఛ |
| 3) | తీగ | త / తీ |

**ఇపుడు నేను మీకు కొన్ని పదాలు చెబుతాను మీరు నాకు అందులోని చివరి అక్షరం/ధ్వనిని చెప్పాలి.**

| క్ర.సం. | పదం | చివరి అక్షరం/ధ్వని |
|---|---|---|
| 1) | పాట | ట |
| 2) | చింతకాయ | య |
| 3) | సమీర | ర |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| ఇచ్చిన పదాలలో 5-6 పదాల చివరి మరియు మొదటి ధ్వనుల గుర్తించును. | 3 |
| ఇచ్చిన పదాలలో 3-4 పదాల చివరి మరియు మొదటి ధ్వనులను గుర్తించును. | 2 |
| ఇచ్చిన పదాలలో 2-1 పదాల చివరి మరియు మొదటి ధ్వనులను గుర్తించును. | 1 |
| ఏ ఒక్క పదము యొక్క చివరి మరియు మొదటి ధ్వనిని గుర్తించ లేదు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 3 :** పుస్తకంలో ఇచ్చిన పరిచ్ఛేదం యొక్క అర్థాన్ని అర్థం చేసుకొనునపుడు పుస్తకం యొక్క పేజీని వెనక్కి/ముందుకు త్రిప్పి అర్థం జోడించుటకు ప్రయత్నం చేయును. తన అభిప్రాయాన్ని వ్యక్తపరుచును.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయుడు విద్యార్థులకు పరిచ్ఛేదం కల్గిన కార్డుషీటును చదువుకొనుటకై ఇవ్వవలెను.
- విద్యార్థులను పరిచ్ఛేదమును జాగ్రత్తగా/శ్రద్ధగా చదువమని చెప్పండి. పరిచ్ఛేదం చదివిన తర్వాత ప్రశ్నలు విచారించ బడుతాయని సూచించండి.
- విద్యార్థులు ఏదేని ఒక పదం చదువుటకు 5 సెకనుల కంటే ఎక్కువ సమయం తీసుకొంటే వారిని తదుపరి పదాన్ని చదవమని చెప్పండి.

**చిహ్న సంకేతాలు :**

1) సరిగా చదువని లేదా మొత్తానికే చదవని పదాలకు స్లాష్ (/) చిహ్న సంకేతాన్ని పెట్టండి.
2) సరియైన విధంగా చదివిన పదాలకు లేదా స్వయంగా సరిదిద్దుకొని చదివిన పదాలకు (∅) చిహ్న సంకేతం పెట్టండి.

చదవడానికి పట్టిన కాలం ....... / 60

విద్యార్థులు 60 సెకనులలో చదివిన పదాలు ...... /25

**పఠన పరిచ్ఛేదం :**

ఆకాశం నీలం రంగులో కనిపించు చుండెను.
పిల్లలు గాలిపటం ఎగరేయాలని అనుకున్నారు.
అక్షత, ‘‘రాము నీవు గాలిపటం తయారుచేయుటకు సహాయం చేస్తావా?‘‘ అని అడిగింది.
అక్షత గాలిపటం తయారుచేసింది.

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| నిర్ధారిత సమయంలో స్పష్టమైన ఉచ్చారణ, యోగ్యమైన వేగంతో మరియు ఆరోహ, అవరోహణలు పాటిస్తు, విరామ చిహ్నలతో 15-25 పదాల పఠనం. | 3 |
| నిర్ధారిత సమయంలో స్పష్టమైన ఉచ్చారణ, యోగ్యమైన వేగంతో మరియు సొంతంగా సరిదిద్దుకొని 14-10 పదాల పఠనం. | 2 |
| నిర్ధారిత సమయంలో పదాలు లేదా అక్షరాలు తట్టుకొంటు 9-5 పదాల పఠనం | 1 |
| ఏ ఒక్క పదం సరిగా చదువలేకపోవును లేదా ఏమియు చెప్పలేక పోవును. | 0 |

**అధ్యయన ఫలితం నం. 4 :** చిత్రంలో ఇచ్చిన పాఠ్యాంశం యొక్క సంబంధాన్ని జోడించి పాఠ్యాంశం గురించి అంచనా వేయును, అర్థం చేసుకొనును.

**ఉపాధ్యాయులకు సూచనలు :** కృత్యానికి సంబంధించిన సూచనలు విద్యార్థులకు వివరించండి.

- చిత్రాలున్న చోట సరియై పదం ఉపయోగించి వాక్యాన్ని నోటుబుక్కులో రాయుము.

1)  మూయుము

2)  అందంగా ఉంది

3)  తో రాయుచెండెను.

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| మూడు వాక్యాలను సరిగా లేఖనం చేయును | 3 |
| రెండు వాక్యాలను సరిగా లేఖనం చేయును | 2 |
| ఒక వాక్యం సరిగా లేఖనం చేయును | 1 |
| ప్రతిస్పందన ఇవ్వలేదు/ప్రశ్న అర్థం కాలేదు | 0 |

**అధ్యయన ఫలితం నం. 5 :** చుట్టు ప్రక్కల గల జంతువులు, పక్షుల గురించి చెప్పును. బడి, ఇల్లు గురించి, చుట్టు ప్రక్కల గల సాంప్రదాయక పద్ధతిలో సొంత భాషలో రాయుటకు ప్రయత్నించును.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు చిత్రం కార్డును విద్యార్థుల చేతికి ఇచ్చి దానిని శ్రద్ధగా పరిశీలించమని చెప్పండి.
- చిత్రంలో ఏ జంతువు/పక్షి ఉందో అడగండి.
- విద్యార్థులను చిత్రాన్ని చూసుటకు అలాగే వాక్యాలను కలుపుటకు గరిష్ఠంగా ఒక నిమిషం సమయం ఇవ్వండి.
- పై ప్రశ్నలకు వాడుకభాషలోని పదాలను స్వీకరించండి. హ్రస్వం, దీర్ఘాల గురించి పట్టించుకో కూడదు.
- విద్యార్థులు కేవలం చిత్రాన్ని మాత్రమే గుర్తించారు కాని పేరు రాయలేక పోయినవారి గురించి నమోదు చేసి పెట్టండి. చిత్రాన్ని చూసుటకు ప్రతి విద్యార్థికి 20 సకెనుల సమయం ఇవ్వండి.

| | | |
|---|---|---|
| **సంబంధిత చిత్రం** | ఐదు జంతువుల చిత్రాలు. |  |
| | ఐదు పక్షుల చిత్రాలు. |  |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| జంతువులు లేక పక్షుల 5–6 పేర్లు రాయును. | 3 |
| జంతువులు లేక పక్షుల 3–4 పేర్లు రాయును. | 2 |
| జంతువులు లేక పక్షుల 1–2 పేర్లు రాయును. | 1 |
| ప్రతిస్పందన ఇవ్వలేదు / ప్రశ్న అర్థం కాలేదు. | 0 |

❑❑❑